TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 116 | శుక్రవారం 20-12-2024 | పేజీలు : 5 | వెల :4/-

- అమిత్ షా క్షమాపణ చెప్పాలని విపక్షాలు డిమాండ్
- జై భీమ్ నినాదాల మోత
- మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ కోరతూ ధర్నా
- రాహుల్, ఖర్గేతో సహా విపక్షాల బైఠాయింపు

# పార్లమెంట్ ప్రాంగణంలో అంబేద్కర్ రచ్చ




**న్యూఢిల్లీ : రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడారంటూ దేశ వ్యాప్తంగా దుమారం రేగుతోంది. అమిత్ షాను వెంటనే బర్త్ రఫ్ చేయాలంటూ విపక్షాలు ఆందోళనకు దిగాయి. అమిత్ షా క్షమాపణలు చెప్పాలంటూ ప్రతిపక్ష సభ్యులు జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు . పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీలు ప్రియాంక, కూటమి పార్టీల ఎంపీలు ధర్నా చేశారు. రాహుల్ , ప్రియాంకాలు నీలం రంగు డ్రస్‌తో ఈ ఆందోళనలో పాల్గొన్నారు. తెలంగాణ నుంచి ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఇతర ఎంపీలు హాజరయ్యారు. లోక్ సభ లాబీ బయట అంబేద్కర్ చిత్ర పటంతో ఖర్గే, ఎంపీ గడ్డం వంశీకృష్ణలతో పాటు ఎంపీలు నిరసన తెలిపారు.**

**అంబేద్కర్ ను అవమానించారు... రాహుల్**

బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించబోదని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కు, ఆయన ఐడియాలజీకి, రాజ్యాంగానికి బీజేపీ వ్యతిరేకమని అన్నారు. ”బాబా సాహెబ్ భారత రాజ్యాంగ నిర్మాత. దేశానికి మార్గం చూపిన మహనీయుడు. ఆయనకు గానీ, ఆయన రూపొందించిన రాజ్యాంగానికి గానీ అవమానం జరిగితే దేశం సహించబోదన్నారు. అంబేద్కర్‌పై ప్రధాని నరేంద్ర మోదీకి ఏమాత్రం గౌరవం ఉన్నా వెంటనే అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే. అంబేద్కర్ పేరుతోనే హక్కులు పొందుతామని, ఆయన పేరు చెప్పుకోవడం కోట్లాదిమంది దళితులు, అణగారిన వర్గాల ఆత్మ గౌరవానికి ప్రతీక అని ఎంపీ ప్రియాంక గాంధీ పేర్కన్నారు.రాజ్యాంగంపై చర్చ సందర్భంగా రాజ్యసభలో మాట్లాడిన అమిత్ షా ఈ మధ్య అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అని అనడం ఫ్యాషన్ అయింది. ప్రతిపక్షాలు తరచూ దేవుడి పేరు స్మరించి ఉంటే స్వర్గానికి చేరుకునేవారని అన్నారు. వెంటనే అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ పడింది. బీజేపీకి అంబేద్కర్ పై ఎలాంటి దురుద్దేశం ఉందో అర్థమవుతోందన్నారు. మరో వైపు తన వ్యాఖ్యలను వక్రీకరించారని అమిత్ షా బదులిచ్చారు. ”నేనెప్పుడూ అంబేద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడలేదు. నా వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించింది. ఆ పార్టీ అవాస్తవాలను ప్రచారం చేస్తున్నది. నా స్పీచ్ ను ఎడిట్ చేసి ప్రజలకు షేర్ చేస్తున్నది. నా స్పీచ్ మొత్తం వినాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. అప్పుడు నిజమేంటో అర్థమవుతుంది’ అని అమిత్ షా అన్నారు. కలలో కూడా అంబేద్కర్ ను కించపరచని పార్టీ నుంచి తాను వచ్చానని చెప్పారు. తన స్పీచ్ ను ఎడిట్ చేసి సర్క్యులేట్ చేస్తున్న కాంగ్రెస్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

**అమిత్ షాపై సభ హక్కుల నోటీస్ ..**

ఇది ఇలా ఉంటే అమిత్ షా చేసిన వ్యాఖ్యలకుగాను రాజ్యసభలో టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రియెన్ ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన (ప్రివిలేజ్ మోషన్) నోటీసు ఇచ్చారు. రాజ్యసభ విధి విధానాలు, ప్రవర్తనా నియమావళిలోని రూల్ 187 కింద ప్రివిలేజ్ మోషన్ నోటీసులు ఫైల్ చేశారు.



# కష్టపడితే విజయం మీ సొంతం..

**విద్యార్థులతో నారా భువనేశ్వరి**

- విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు
- ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరం
- నిత్యం ప్రజల గురించి ఆలోచించే చంద్రబాబే నాకు స్ఫూర్తి
- కుప్పం డిగ్రీ కాలేజీ విద్యార్థులతో నారా భువనేశ్వరి ముఖాముఖి

**కుప్పం :** పట్టుదల, దృఢ సంకల్పం ఉంటే విజయం మన సొంతమవు తుందని, ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడితే ఏదైనా సాధించవచ్చని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మన దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందన్నారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో గురువారం ముఖాముఖి నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు.
విద్యార్థులను చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయని ఆమె తెలిపారు. విద్యార్థులను చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి. నేనూ మీలాగే సరదాగా గడిపాను. కాలేజ్ డేస్ లైఫ్ అంతా గుర్తుంటాయి.
నేను చదువుకుంటూ ఉండగా 19 ఏళ్లకే పెళ్లి చేశారు. నాకు ఆ వయసులో ఏమీ తెలీదు. నా భర్త చంద్రబాబు నాయుడు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఒక చాలెంజ్ గా తీసుకుని పనిచేశాను. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థానాలకు వెళ్లాలని కోరారు.
ఆటపాటలే కాదు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విజయం ఊరికే ఏమీ రాదని కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదన్నారు. ఎంత హార్డ్ వర్క్ చేస్తే అంత ఉన్నత స్థానాలకు మనం

మిగతా 2లో



# లోక్ సభలో తోపులాట

- బిజెపి ఎంపికి గాయాలు
- బిజెపి సభ్యుడు ప్రతాప్ సారంగికి గాయాలు
- కాంగ్రెస్ సభ్యులు తనను తోసివేశారంటూ ఆరోపణ
- బిజెపి సభ్యులే తనను అడ్డుకున్నారన్న రాహుల్

**న్యూఢిల్లీ :** లోక్‌సభ, రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానకర వ్యాఖ్యలు చేసినందుకు ఆయన క్షమాపణలు చెప్పాలని ప్రతిపక్ష పార్టీల నాయకులు పట్టుబట్టారు. ఈ క్రమంలో లోక్ సభలోకి వెళ్లేందుకు అధికార , విపక్ష ఎంపీల వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో వారి మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఒక ఎంపీ తలకు గాయాలయ్యాయి.

**కాంగ్రెస్, బిజేపీ పోటాపోటీ నిరసనలు...**

రాజ్యసభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యాలను నిరసిస్తూ, కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటు ఆవరణలో అంబేద్కర్ ఫోటోలు పట్టుకొని నిరసన చేశారు. అలాగు పార్లమెంటు ఆవరణలో అంబేద్కర్ ఫోటోలను చేతిలోపట్టుకొని ఉన్నా కాంగ్రెస్ ఎంపీల ఫోటోలను బిజేపీ సోషల్ మీడియాలో మార్ఫింగ్ చేసి పోస్ట్ చేసింది. దీంతో కాంగ్రెస్ ఎంపీలు లోక్ సభలో గురువారం బిజేపీ క్షమాపణలు చెప్పాలని నిరసన చేశారు. హోం మంత్రి అమిత్ షా

మిగతా 2లో

## అమరావతి పనులకు చంద్రబాబు మంత్రి వర్గం

# గ్రీన్ సిగ్నల్

- ఏపీ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు ఎన్టీరంగా వర్సిటీకి 50 ఎకరాల భూమి
- జూనియర్ కాలేజీల్లోనూ మధ్యాహ్న భోజనం
- పోలవరం ప్రాజెక్టు కోసం కొత్త టెండర్లు
- ధాన్యం కొనుగోలుకు మరో 1000 కోట్ల సాయం
- మంత్రి మండలి భేటీలో 21 అంశాలపై చర్చ
- కొన్ని కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన కేబినెట్



**అమరావతి:** అమరావతి పనులకు ఏపీ కేబినేట్ ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 21 అంశాలతో కూడాన ఏజెండాపై ఈ భేటీలో చర్చించి.. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి రాజధానిలో మొత్తం 20 ఇంజనీరింగ్ పనులకు 8821 కోట్లు పరిపాలన అనుమతులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అమరావతిలో 25 ఇంజినీరింగ్ పనులు చేపట్టేందుకు 24,316 కోట్లు మంజూరుకు ప్రతిపాదనకు

మిగతా 2లో



2లో

## ఓఆర్ఆర్ లీజ్ టెండర్ పై విచారణ అసెంబ్లీలో రేవంత్ ప్రకటన..

# ఈ కార్ రేస్ స్కామ్ - కెటిఆర్ ఎ1గా కేసు నమోదు



**హైదరాబాద్ :** ఫార్ములా-ఈ కార్ రేసింగ్ స్కామ్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా కేటీ ఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎం డీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని చేర్చారు. విదేశీ కంపెనీకి ఎలాంటి అనుమతులు లేకుండానే రూ. 55కోట్లు చెల్లించారనే ఆరోపణలతో

మిగతా 2లో

# అప్పులపై బిఆర్ఎస్ చెబుతున్నవన్నీఅబద్దాలే



**ఉప ముఖ్యమంత్రి భట్టి**

**హైదరాబాద్ :** అప్పులపై బిఆర్ ఎస్ నేతలు చెబుతున్నవన్నీఅబద్దాలేనని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.. వివిధ కార్పొరేషన్ ల ద్వారా రుణాలు తీసుకున్న కెసిఆర్ ప్రభుత్వం వాటిని మాత్రం వెల్లడించడం లేదని చెప్పారు.. ఆర్థిక పరిస్థితిపై నేడు అసెంబ్లీలో నేడు జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ చేసిన అప్పులపై సుదీర్ఘంగా

మిగతా 2లో



2

## భట్టి లెక్కల పద్దు తప్పుల తడకే.. హరీశ్ రావు

# అమరావతి పనులకు చంద్రబాబు మంత్రి వర్గం గ్రీన్ సిగ్నల్

ఆమోదించారు. 176 పనుల మంజూరు కేడర్ స్ట్రెంత్‌ను నూతనంగా ఏర్పాడిన 12 నగర పంచాయతీలు మున్సిపాలిటీలకు బదిలీకి కేబినెట్‌లో ఆమోదించారు. జల్ జీవన్ మిషన్‌లో కొన్ని పనులను రద్దుచేసి తిరిగి మోడిఫై చేసిన అయిదు పనులకు రీ టెండర్ పిలిచేందుకు, అగ్రిమెంటు గడువు పొడిగించేందుకు కేబినెట్‌లో ఆమోదించారు.ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు 14 పోస్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేందుకు కేబినెట్ అనుమతిచ్చింది. అమరావతి అభివృద్ధికి హడ్కో నుంచి 11 వేల కోట్లు కేఫ్ డబ్బు నుంచి 16 వేల కోట్లు రుణం తీసుకోవడానికి ఆమోదం తెలిపింది. ఏపీ రీసర్వే ప్రాజెక్టుకు సంబంధించి గ్రామ కంఠం భూముల సర్వే కోసం తీసుకున్న 679 సూపర్ న్యుమరి డిప్యూటీ తహసీల్దార్‌లను మరో రెండేళ్ల కొనసాగించేందుకు మంత్రి మండలి ఆమోదించింది. ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్ర ఏర్పాటుకు 50 ఎకరాల 20 సెంట్లు భూమికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

**స్టాంప్ డ్యూటీ మినహాయింపు..**

ఎంప్లాయీ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌కు కర్నూలు రూరల్ మండలంలో బి టాండ్రపాడు గ్రామంలో కేటాయిస్తూ చేసిన ప్రతిపాదనకు కేబినెట్‌లో ఆమోదించారు. వరద బాధితులకు స్టాంప్ డ్యూటీ మినహాయింపులకు ఆమోదం తెలిపారు. ధాన్యం కొనుగోలుకు ఏపీ మార్క్‌ఫెడ్‌కు అదనంగా మరో 1000 కోట్లు రుణం జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ నుంచి తీసుకొని పౌరసరఫరాల శాఖకు బదిలీ చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**పోలవరం కోసం కొత్త టెండర్లు..**

పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ పనులకు ఒప్పందం ఇప్పటికే గడువు ముగిసినందున టెండర్లు పిలవడానికి కేబినెట్ అనుమతి ఇచ్చింది. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఎన్టీపీసీ, ఎన్ఆర్ఈడీసీఏపీ జాయింట్ వెంచర్ ప్రతిపాదనకు కేబినెట్లో ఆమోదం తెలిపారు. ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీ మోడల్ స్కూలు, ఏపీ రెసిడెన్షియల్ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కింద పాఠ్యపుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్, నోట్ బుక్కులు, ప్రాక్టికల్ రికార్డుల కోసం 32,45,88,679 రూపాయల కోసం కేబినెట్‌లో పరిపాలనా అనుమతి మంజూరు చేశారు. 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ డిసెంబర్ 2024 నుంచి మధ్యాహ్న భోజనం అమలుకు నిధులు కేటాయింపునకు పరిపాలన అనుమతి మంజూరు చేశారు.

# అప్పులపై బిఆర్ఎస్ చెబుతున్నవన్నీఅబద్ధాలే

వివరణ ఇచ్చారు.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అప్పులు రూ 52 వేల కోట్లేనని స్పష్టం చేశారు.అబద్ధాలు చెప్పడం బీఆర్ఎస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని,తిమ్మిని బమ్మిని చేయడంలో హరీశ్ రావు సిద్ధహస్తుడంటూ విరుచుకుపడ్డారు భట్టి .. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశామని పేర్కొన్నారు. రాష్ట్రం మొత్తం అప్పు రూ.6 లక్షల 71 వేల కోట్లు అప్పు ఉందని ఆయన తెలిపారు. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారని.. ఉన్నవి లేనట్టు, లేనివి ఉన్నట్లు చెప్పడం ఆయనకే చెల్లిందని ఫైర్ అయ్యారు. కెసిఆర్ ప్రభుత్వం తమకు వారసత్వంగా ఇచ్చిన పెండింగ్ బిల్లుల విలువే రూ.40వేల 150 కోట్లు ఉన్నాయని అన్నారు. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్ల అప్పు ఉందన్నారు. ఇక బిఆర్ ఎస్ ప్రభుత్వం తమ పదేళ్ల హాయంలో రూ .7 లక్షల కోట్లకు పైగా అప్పుల చేశారరన్నారు. కానీ వారు మాత్ర నాలుగు లక్షల కోట్లు మాత్రమే అప్పుచేశారని చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు..

తాము అధికారంలోకి వచ్చాక రూ.52 వేల కోట్లు అప్పు చేశామని తెలిపారు. తప్పుడు లెక్కలు చెప్పి సభను తప్పుదోవ పట్టించారని బీఆర్ఎస్ అంటోందని.. సభలోనే కాదు బయట కూడా ఏది పడితే అది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరంపై చెసిన అప్పులు తాము తీరుస్తున్నామని తెలిపారు.. అలాగే ఫిషరీస్ కార్పొరేషన్ తో పాటు ఇతర కార్పొరేషన్ ల ద్వారా సేకరించిన అప్పలను తమ ప్రభుత్వం క్రమ పద్ధతిలో చెల్లిస్తున్నామన్నారు.. ఇప్పటి వరకు రూ .26 వేల కోట్ల రూపాయిల అప్పులు తీర్చామన్నారు.

వాళ్ల లాగా తాము ప్రభుత్వం ఆస్తులను అమ్ముకోలేదంటూ బిఆర్ఎస్ పార్టీకి చురకలంటించారు. ఎయిర్‌పోర్టు,, ఓఆర్ఆర్ లీజుకు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఏ ఆస్తులను అమ్మకుండానే హామీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు, బకాయిలను క్లియర్ చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. పదేళ్ల పాటు స్కూళ్లలో డైట్ బిల్లులు కూడా పెంచలేదు. తాము డైట్ బిల్లు పెంచామని.. యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తుమని అన్నారు. కాగ్ రిపోర్ట్ లో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ అప్పులను వెల్లడించడం లేదని ఈ సందర్భంగా భట్టి గుర్తు చేశారు

# భట్టి లెక్కల పద్దు తప్పుల తడకే.. హరీశ్ రావు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే లక్ష కోట్ల అప్పు చేసిందని హరీష్ అన్నారు. తొలి ఏడాదిలోనే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని, ఇదే కొనసాగితే ఐదేండ్లలో అప్పుల్లో మమ్మల్ని మించిపోతారని విమర్శించారు. భూములను కుదువ పెట్టి అప్పులు చేయాలని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారా లేదా అని ప్రశ్నించారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములను అమ్మేందుకు ప్రయత్నం చేశారని ఆరోపించారు.

అసెంబ్లీలో అర్థిక కార్యక్రమాలపై జరిగిన స్వల్పకాలిక చర్చలో పాల్గొన్న హరీశ్ రావు మాట్లాడుతూ, భట్టి తాము అప్పు చేశామని పదే పదే అంటున్నారని, తమ అప్పు కేవలం రూ.4.14 లక్షల కోట్లేనని ఈ సందర్భంగా అన్నారు. కరోనా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నామని, రూ.39 వేల కోట్లు కరోనా సమయంలో అప్పు తీసుకున్నామని తెలిపారు. కరోనా వల్ల, కేంద్ర వైఖరి వలన ఆదాయం తగ్గిందని, అందుకోసం కొంత అప్పు చేయాల్సి వచ్చిందని అన్నారు. అదే విధంగా గత ప్రభుత్వం తమకు రూ.70 వేల కోట్ల అప్పు ఇచ్చిందని, అది తమ ఖాతాలో ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఇవన్నీ తీసేస్తే తాము చేసిన అప్పు కేవలం రూ.4.14 లక్షల కోట్లేనని తెలిపారు.

తాము దిగిపోయే నాటికి రాష్ట్ర ఆదాయం రూ.1.53 లక్షల కోట్లు ఉందని హరీష్ రావు అన్నారు. రెవెన్యూ రాబడి, వ్యయం పరంగా చూస్తే తాము కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే ఇచ్చామని తెలిపారు. తమ ప్రభుత్వం రూ.2.96 లక్షల కోట్ల బడ్జెట్ రాష్ట్రాన్ని కాంగ్రెస్ కు అప్పగించామని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఏడాదిలోనే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని తెలిపారు. తమ ప్రభుత్వం 10 ఏళ్లలో రూ.7 లక్షల కోట్ల అప్పు చేస్తే, కాంగ్రెస్ ఐదేళ్లలోనే 7 లక్షల కోట్లు మించి పోతుందని ఎద్దేవా చేశారు. అప్పులపై తాను చెప్పింది తప్పైతే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు.

**అబద్ధాలు చెప్పడంలో హరీశ్ రావు తర్వాతే ఏవరైనా ..**

అబద్ధాలు చెప్పడం హరీష్ రావు తర్వాతే ఎవరైనా అంటూ భట్టి కౌంటర్ ఇచ్చారు. తప్పుడు లెక్కలు చెప్పి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం కట్టిన అప్పే రూ.1 లక్షా 18 వేల కోట్లు అయితే మళ్లీ లక్ష కోట్ల అప్పు చేశామనటం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలా అడ్డగోలుగా ఖర్చు చేయలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో ఎప్పుడైనా లక్ష18 వేల కోట్ల అప్పు కట్టారా అని నిలదీశారు.

బీఆర్ఎస్ నేతలకు అప్పు తెచుకోవడం.. దోచుకోవడం.. తినడం తప్ప ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన నాటికి రాష్ట్ర అప్పు 6 వేల కోట్లే అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు.

# ఎల్బీనగర్ నుంచి ఆరాంఘర్ వరకు
# డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్లు.. నిర్మాణానికి జీహెచ్ఎంసీ రెడీ

- ఎల్బీనగర్ నుంచి ఆరాంఘర్ వరకు ఐఆర్ఆర్‌పై నాలుగు కొత్త ఫ్లై ఓవర్లు
- హెచ్ సిటీలో రూ.955 కోట్లతో పనులు
ప్రత్యేక ఆకర్షణగా ఒకే మార్గంలో ఫ్లై ఓవర్, మెట్రో మార్గం
- త్వరలోనే పనులకు టెండర్లు..




**హైదరాబాద్ :** ఎల్బీనగర్ నుంచి ఆరాంఘర్ వరకు ఉన్న ఇన్నర్ రింగు రోడ్లుపై కొత్తగా నాలుగు ఫ్లై ఓవర్ల నిర్మాణానికి జీహెచ్ఎంసీ సన్నద్ధమవుతున్నది. హెచ్-సిటీ ప్రాజెక్టులో భాగంగా ఎల్బీనగర్-ఆరాంఘర్ ప్రాంతాల మధ్య ఐఆర్ఆర్ (ఇన్నర్ రింగు రోడ్డు)పై ఆరు లేన్ల వెడల్పుతో దాదాపు రూ.955 కోట్ల వ్యయంతో మరో నాలుగు ఫ్లై ఓవర్ల నిర్మాణానికి ఇటీవల ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే.

ఇందులో భాగంగానే తొలిసారిగా డబుల్ డెక్కర్ విధానంలో నిర్మాణం చేయనుంది. ట్క కింద ఫ్లై ఓవర్, పైన మెట్రో మార్గం ఉండనుంది. ఈ మేరకు నాగోల్ నుంచి ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట, ఆరాంఘర్ చౌరస్తా, శంషాబాద్ మీదుగా అంతర్జాతీయ విమానాశ్రయం వెళ్లే 36.8 కిలోమీటర్ల పొడవైన మెట్రో రైల్ మార్గంతో ఆయా ఫ్లై ఓవర్లను అనుసంధానం చేయనున్నారు. నాలుగు ఫ్లై ఓవర్లను టీకేఆర్ కాలేజీ కూడలి, గాయత్రి నగర్, మందమల్లమ్మ జంక్షన్లు మీదుగా ఒకటి, ఒమర్ హొటల్ నుంచి సోయబ్ హొటల్ వరకు వయా మెట్రో ఫంక్షన్ హాల్ మీదుగా మరొకటి, బండ్లగూడ-ఎర్రకుంట క్రాస్‌రోడ్ జంక్షన్ మీదుగా మూడో ఫ్లై ఓవర్, మైలార్‌దేవ్‌పల్లి, శంషాబాద్ రోడ్డు, కాటేదాన్ జంక్షన్ల మీదుగా నాలుగో ఫ్లై ఓవర్ నిర్మాణం జరగనుంది. కాగా ఎస్ఆర్‌డీపీలో భాగంగా ఇప్పటికే జీహెచ్ఎంసీ ఇప్పటికే చాంద్రాయణగుట్ట, ఒవైసీ చౌరస్తా , బైరామల్‌గూడ, ఎల్బీనగర్ కూడళ్లలో ఫ్లై ఓవర్లను నిర్మించగా, తాజాగా హెచ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నాలుగు ఫ్లై ఓవర్ల పనులను తెరమీదకు తీసుకువచ్చింది.



## అయ్యప్ప భక్తులతో వెళ్తున్న బస్సు ఢీకొని.. కొత్త జంట మృతి

**పాతానమిట్టై:** కొత్తగా పెళ్లి అయిన దంపతులు కేరళలో జరిగిన కారు, బస్సు ప్రమాదంలో మృతిచెందారు. మురింజకల్‌లో ఆ ప్రమాదం జరిగింది. నవంబర్ 30వ తేదీన ఆ జంట పెళ్లి చేసుకున్నది. పెళ్లి అయిన 20 రోజుల్లోనే ఆ జంట ప్రాణాలు విడిచింది. వివరాల్లోకి వెళ్తే.. అను, నిఖిల్ .. రాష్ట్ర పునలూరు హైవేపై జరిగిన ప్రమాదంలో మృతిచెందారు. హానీమూన్ కోసం మలేషియాకు వెళ్లిన ఆ జంట .. తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఆ జంటకు చెందిన పేరెంట్స్ కూడా ఆ ప్రమాదంలో మృతిచెందారు. బీజూ అనే వ్యక్తి కారు నడుపుతుండగా ప్రమాదం జరిగింది. ఏపీ నుంచి వచ్చిన అయ్యప్ప యాత్రికుల బస్సు ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. పూనకావు చర్చి సమీపంలో ఉన్న శ్మశానవాటికలో ఇవాళ ఆ నలుగుర్ని ఖననం చేశారు. ఆ కొత్త జంట నవంబర్ 30న పెళ్లి చేసుకోవడానికి ముందు 8 ఏళ్ల పాటు రిలేషన్‌లో ఉన్నది. మలేషియాలో హానీమూన్ ట్రిప్ పూర్తి చేసుకున్న ఆ జంట.. బంధువుల్ని కలిసేందుకు వెళ్లి ప్రమాదానికి గురయ్యారు. ఇంటికి ఏడు కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగింది.

## టీటీడీ కీలక నిర్ణయం.. తిరుమల విజన్-2047
## రూపకల్పనకు ఏజెన్సీల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానం



**తిరుమల :** టీటీడీ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్రా విజన్-2047కు అనుగుణంగా తిరుమలలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించే ప్రణాళికతో ' తిరుమల విజన్- 2047' ను ప్రారంభించింది. ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రఖ్యాత ఏజెన్సీలను ఆహ్వానిస్తూ ప్రతిపాదనల కోసం ఆర్ఎఫ్‌పీని విడుదల చేసింది.తిరుమల అభివృద్ధిలో సాంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించిన మేరకు టీటీడీ లక్ష్యాలను నిర్దేశించుకుంది.

తిరుమల విజన్ 2047 లక్ష్యాలను చేరుకునేందుకు, పట్టణ ప్రణాళిక, ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ నిర్వహణపై ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఏజెన్సీల నుంచి ప్రతిపాదనలను టీటీడీ ఆహ్వానిస్తోందని ఒక ప్రకటనలో వెల్లడించారు.

తిరుమల అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేయడం, ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరించడం, తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి భవిష్య వ్యూహాలను రూపొందించడం లాంటి ప్రణాళిక రూపకల్పన కోసం కన్సల్టెంట్‌ను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.మూడు వారాల్లోగా ఆసక్తి గల ఏజెన్సీల నుంచి ప్రతిపాదనలను కోరుతున్నట్లు టీటీడీ వివరించారు. ఇలాంటి భారీస్థాయి పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఏజెన్సీలకు ముందస్తు అనుభవం తప్పనిసరిగా ఉండాలని సూచించింది.

## కష్టపడితే విజయం మీ సొంతం..
## విద్యార్థులతో నారా భువనేశ్వరి

చేరుకోగలమన్నారు. విజయానికి షార్ట్ కట్ లేదని, విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చునని ఆమె అన్నారు. నేను నా కుమారుడు లోకేష్ కి కూడా అదే చెప్పేదాన్ని అని తెలిపారు. అదేవిధంగా అన్ని రంగాల్లోనూ మహిళలదే హవా అని, ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లని, తర్వాత పరిస్థితులు మారాయని, అన్ని రంగాల్లోనూ మహిళలు ముందున్నారని ఆమె పేర్కొన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ఐటీ రంగంలో కూడా మహిళలు అద్భుతంగా రాణిస్తున్నారని, మగవారితో సమానంగా ప్రతిభ కనబరుస్తున్న విషయం గుర్తు చేశారు.

**కుప్పం అభివృద్ధి మా బాధ్యత..**

చంద్రబాబు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారు. ప్రజలకు సేవ చేయాలని తపిస్తారని, ఇప్పుడు స్వర్ణాంధ్ర-విజన్ 2047 లక్ష్యంతో ముందుకెళుతున్నారని నారా భువనేశ్వరి తెలిపారు. పేదరికం లేని సమాజమే ఆయన లక్ష్యమని చంద్రబాబు ను సొంత బిడ్డగా భావిస్తూ ఆయనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం మేము తీర్చుకోలేమని ఆమె తెలిపారు. రాబోయే ఐదేళ్లలో కుప్పంను అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మాటిస్తున్నానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కుప్పం డిగ్రీ కాలేజీ ఆవరణలో ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని భువనేశ్వరి హామీ ఇచ్చారు. అనంతరం కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ శ్రీకాంత్, సహా పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఈ కార్ రేస్ స్కామ్ -
## కెటిఆర్ ఎ1గా కేసు నమోదు

కేసు నమోదయింది. కేటీఆర్ పై కేసు నమోదు చేయడానికి అనుమతించాలని గత నెల గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. దీంతో, కేటీఆర్ పై కేసు నమోదు చేయడానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నాలుగు రోజుల క్రితం అనుమతిని ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేసు నమోదు చేయాలంటూ మూడు రోజుల క్రితం ఏసీబీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లేఖ రాశారు. గవర్నర్ అనుమతిని కూడా లేఖకు జత చేశారు. ఈ క్రమంలో కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది. నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. 13 (1) ఏ, 13 (2) పీసీ యాక్ట్, 409, 102 బీ సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు. కేబినెట్ అనుమతి, ఫైనాన్స్ క్లియరెన్స్ లేకుండా నిధులు చెల్లించారని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు.

## లోక్ సభలో తోపులాట

క్షమాపణలు చెప్పాలి డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ చేస్తున్న నిరసనలను నిర్వీర్యం చేయడానికి బిజేపీ ఎంపీలు కూడా ఆందోళనకు దిగారు.. అమెరికా వ్యాపారవేత్త జార్జి సోరోస్ తో కలిసి దేశాన్ని నాశనం చేయడానికి కాంగ్రెస్ కుట్రచేస్తోందని బిజేపీ ఎంపీలు ఆరోపణలు చేస్తూ నిరసనలు చేశారు. కాంగ్రెస్ ఎంపీలకు పోటీగా బిజేపీ ఎంపీలు కూడా నిరసనకు దిగారు.

లోక్ సభ స్పీకర్ వెల్ వరకు నిరసనకారులు చేరుకొవడంతో తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఒడిశా బిజేపీ ఎంపీ ప్రతాప్ సారంగి తలకు గాయాలయ్యాయి. ఆయనను చికిత్స కోసం ఆస్పత్రికి తరలిస్తుండగా రాహుల్ గాంధీ లోక్ సభలో మరో ఎంపీని తోశారని.. ఆయన తోసిన ఎంపీనే తనపె పడ్డారని ఎంపీ ప్రతాస్ సారంగి మీడియా ముందు ఆరోపణలు చేశారు. బిజేపీ ఎంపీ ప్రతాప్ సారంగి ఆరోపణలపై రాహుల్ గాంధీ స్పందించారు. తాను స్పీకర్ వెల్ వరకు వెళుతుంటే బిజేపీ ఎంపీలు తనను అడ్డుకున్నారని.. ఈ క్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను సైతం వారు తోసేశారని ఆరోపించారు. ఏం జరిగిందో కెమెరాలో రికార్డ్ అయి ఉంటుందని అందరూ అది చూడాలని మీడియా ముందు స్పష్టం చేశారు.

అంతకుముందు పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు మాట్లాడుతూ.. అమిత్ షా చేసిన వ్యాఖ్యలలో నుంచి కొంత భాగం చూపి కాంగ్రెస్ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ను పదపదే బిజేపీ మంత్రులు అవమానిస్తున్నారని అన్నారు. తమ నిరసనల్లో అంబేద్కర్ ఫొటోలను మార్ఫింగ్ చేయడంతో ఈ విషయం స్పష్టమవుతోందన్నారు.

## ఓఆర్ఆర్ లీజ్ టెండర్‌పై
## విచారణ అసెంబ్లీలో రేవంత్ ప్రకటన..

**హైదరాబాద్ :** బిఆర్ఎస్ ప్రభుత్వంలో 30 ఏళ్లు లీజ్ కు ఇచ్చిన ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. కాగా, అసెంబ్లీలో నేడు ఆర్థిక వ్యవహారాలపై జరిగిన స్వల్ప కాలిక చర్చలో పాల్గొన్న హరీశ్ రావు తాము ఓఆర్ ఆర్ ను అమ్మివేశారంటూ కాంగెస్ నేతల ప్రచారాన్ని తప్పు పట్టారు.. ప్రభుత్వం మీ చేతుల్లోను ఉందని, మీరు ఆ టెండర్ ను రద్దు చేయవచ్చని అన్నారు.. దీనిపై స్పందించిన రేవంత్ రెడ్డి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారన్నారు. . దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు.

క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు.వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక దీనిపై హరీశ్‌రావు విచారణ కోరారని, .. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు.

**టెండర్ ను రద్దు చేయమంటే...**

హరీశ్‌రావు..ఓఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

## మోండా మార్కెట్ పూజా స్టోర్‌లో..
## ఐఎస్ సదన్ స్క్రాప్ గోదాంలో.. అగ్నిప్రమాదాలు



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో రెండు భారీ అగ్నిప్రమాదాలు జరిగాయి. ఓల్డ్ సిటీలోని ఓ స్క్రాప్ గోదాంలో, సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్‌లో మంటలు అంటుకున్నాయి. దీంతో భారీగా ఆస్తి నష్టం జరిగింది. గురువారం తెల్లవారుజామున మోండా మార్కెట్లోని ఓ పూజా స్టోర్‌లో మంటలు దట్టంగా వ్యాపించాయి. క్రమంగా అవి పక్కనే ఉన్న నాలుగు దుకాణాలకు అంటుకున్నాయి. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో మంటలను ఆర్పివేశారు. అయితే భారీగా మంటలు ఎగసి పడటంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

**పాతబస్తీలో..**

పాతబస్తీలోని ఐఎస్ సదన్ పీఎస్ పరిధిలో ఉన్న మాదన్నపేట చౌరస్తాలో ఓ స్క్రాప్ గోదాంలో మంటలు అంటుకున్నాయి. తెల్లవారుజామున 4:30 ప్రాంతంలో ఈ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి పోలీసులు చేసుకున్నారు. ఆరు ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే గోదాంలోని వస్తువులు పూర్తిగా కాలి బూడిదైపోయాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

## వార్షిక క్రెడిట్ టార్గెట్ అచీవ్మెంట్ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 19 :**జిల్లా పాలనాధికారి రాజర్షి షా స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిసి,డిఎల్ ఆర్ సి మీటింగ్ వార్షిక క్రెడిట్ టార్గెట్ అచీవ్ మెంట్ పై సంబంధిత అధికారులతో సమీ క్షించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లా డుతూ జిల్లాలో బ్యాంకు లింకేజి నా ద్వారా అర్హత కలిగిన సంఘాలకు టార్గెట్ ప్రకారం రుణాలను అందిం చాలని, జిల్లా లక్ష్యాలను సాధించాలని ఆన్నారు.అదే విధంగా రుణాల పంపిణీ తో పాటు రికవరీ వంద శాతం చేయాలని, క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని అన్నారు.జిల్లాలో విజయ పాల అమ్మకాలు విస్తృత పరిచే దిశగా, ప్రయోగా త్మకంగా 500 మంది పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ మహిళా సభ్యుల విజయసఖి పేర విజయ పాలు, పాల ఉత్పత్తుల విక్రయం చేపట్టే ప్రతిపాదన విజయ డి.డి. మధుసూదన్ ప్రతిపాదించగా ఈ ప్రతిపాదనను జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా ఆసక్తి గల మహిళా సభ్యు లు 100 మందికి తొలుత ప్రతిపాదించిన 25 వేల రుణాన్ని ఇవ్వడానికి అంగీకరించారు. అలాగే మండల కేంద్రాల్లో, మహిళా సభ్యులతో ఈ విజయపాల అమ్మకాలు చేపట్టా లని డిఆర్డివో సాయన్నను జిల్లా పాలనాధికారి ఆదేశిం చారు.ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవి యా, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్, ఆర్ ఎం టిజిబి ప్రభుదాస్, నాబార్డ్ అబ్దుల్ రవుఫ్, సంబంధిత అధికారులు, వివిధ బ్యాంకు మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో సరస్వతి అమ్మవారి అభివృద్ధి కోసం మాట్లాడిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 19 :**అసెంబ్లీలో బాసర సరస్వతి అమ్మవారి అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి అదేవిధంగా సభాధ్యక్షులకు బాసర సరస్వతి అమ్మవారికి తక్షణమే 42 కోట్ల రూపాయలు విడుదల చేసి అమ్మవారి గర్భగుడిని పనులు చేపట్టాలని, అదేవిధంగా 2027లో గోదావరి పుష్కరాలు వస్తున్న సందర్భంగా వాటిని దృష్టిలో పెట్టుకొని , అదేవిధంగా అమ్మవారి అభివృద్ధి కోసం దాతలు కూడా 5 కోట్ల రూపాయలతో ముందుకు వచ్చారు అటువంటి దాన్ని వెంటనే ప్రభుత్వం డోనర్స్ కూడా వారికి పర్మిషన్ ఇవ్వాలని గురువారం అసెంబ్లీలో ప్రభుత్వానికి సభాధ్యక్షులకు శాసనసభ్యులు రామారావు పటేల్ వివరించడం జరిగింది.

## రైతుల పక్షాన బిజెపి పోరాటం

### ఎడ్లబండి పై అసెంబ్లీకి వెళ్లిన బిజెపి ఎమ్మెల్యేలు

### రైతు భరోసా, రుణమాఫీ చేయాలని డిమాండ్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 19 :**కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడిచినప్పటికీ, రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 15 వేల రూపాయలు రైతు భరోసా ఇవ్వకపోవడం, రెండు లక్షల పైన ఉన్న వారికి రుణమాఫీ చేయకపోవడంతో బిజెపి ఎమ్మెల్యేలు రైతుల పక్షాన తమ పోరాటాన్ని ప్రారంభించారు.ఎడ్ల బండ్లపై అసెంబ్లీకి వెళ్లి వారు రైతుల సమస్యలపై గళ మెత్తారు. ఈ సందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ రైతాంగ సంక్షేమమే ధ్యేయమంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కా స్ రైతులకు శాపంగా మారిందన్నారు. రైతు భరోసా ఇవ్వకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారుల బారిన పడి అప్పుల పాలవుతు న్నారన్నారు. కాంగ్రెస్ సర్కార్ కు రైతుల ఉసురు తగులు తుందన్నారు. వ్యవసాయ కార్మికులకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కల్లిబొల్లి మాటల తో కాలయాపన చేయడం కాంగ్రెస్ కు అలవాటైందన్నారు. బిజెపి ఎమ్మెల్యేలు పాయల శంకర్, రాకేష్ రెడ్డి, పాల్వా యి హరీష్ బాబు ఉన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### తెలంగాణ మాదిగ జేపీసీ జిల్లా అధ్యక్షుడు



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 19 :**నిన్న జరిగిన పార్లమెంటు సమావేశాలలో. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అవమానకరంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ మాదిగ జేపీసీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు.తక్షణమే అమిత్ షా గారు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని,లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది

# దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలి






### నేరాల కట్టడిలో గస్తీ, పెట్రోలింగ్ నిర్వహిస్తూ, బీట్ పద్ధతిని అనుసరించాలి

### నేరస్తులకు శిక్షలు పడటంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిపి లకు, కోర్టు డ్యూటీ అధికారులకు సత్కారం

### సిఈఐఆర్ ద్వారా 28 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేత

### జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 19 :**జిల్లా నందు అన్ని పోలీస్ స్టేషన్లో వారిగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల ను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా పోలీసు అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరంలో కాలంలో పెండింగ్లో ఉన్న పూర్తికి కేసులను విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా కోర్టులనందు చార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. ఆదిలాబాద్ జిల్లా నందు నేరాల అదుపునకు నూతన పోలీసు సిబ్బం దిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ పెట్రోలింగ్, గస్తీ, రాత్రి సమయాలలో బీట్ పద్ధతిని ఉపయోగిస్తూ, బ్లూ కోర్ట్, డయల్ హండ్రెడ్ సిబ్బందిని వినియోగిస్తూ ఆర్థిక నేరాలను కట్టడి చేయాలని సూచించారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ, గంజాయి, పోక్సో, గ్రేవ్, నాన్గ్రే వ్, మహిళల పట్ల జరుగు నేరాల పై పోలీసు అధికారుల తో సమీక్ష నిర్వహించారు. కోర్టు డ్యూటీ అధికారులతో ప్రతి శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేసి కోర్టుల నందు జరిగే విచారణ పద్ధతిని,కేసుల ప్రస్తుత స్థితిగతులను పర్యవేక్షించాలని సూచించారు. రాత్రి సమయాలలో గస్తీ నిర్వహిస్తున్న సమయం లో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను విచారించి ఫింగర్ప్రింట్ యంత్రాల ద్వారా పరిశీలించాలని సూచించారు. గ్రామాల వారిగా మాదకద్ర వ్యాల పై అవగాహన కల్పిస్తూ రైతులను గంజాయి దళా రులు చేసే మోసాలపై వివరించాలని యువతకు గంజాయి వల్ల కలిగే అనర్థాలపై చైతన్యపరచాలని సూచించారు. మత్తు పదార్థాలు బారిన పడకుండా పట్టణాలలో కళాశా లల నందు విద్య ప్రాంగణాల నందు అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తూ యువతను మత్తు పదార్థాలు బారిన పడకుండా చూడాలన్నారు. ఈ నెల నందు జిల్లాలో సంభవించిన మూడు కేసుల నందు నేరస్తులకు జీవితకా ల శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన పిపిలు సంజయ్ వైరాగరి మరియు మేకల మధుకర్ లను జిల్లా ఎస్పీ స్వయంగా అధికారుల సమక్షంలో శాలువాతో సత్కరించి బహుమతి ప్రధానం చేశారు. అదేవిధంగా ఈ కేసుల నందు సాక్షులను ప్రవేశపెట్టడంలో ప్రతిభ కనబరిచిన కోర్టు లైసన్ అధికారి ఎం గంగాసింగ్, కోర్టు డ్యూటీ అధికారులు ఎంఏ జమీర్ మరియు రవీందర్ లను శాలువాతో సత్కరించి నగదు బహుమతి ప్రధానం చేసి అభినందిం చారు. కోర్టు డ్యూటీ అధికారులు తమకు కేటాయించిన విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు రివార్డులను అందిస్తూ ప్రోత్సహిస్తామని తెలియజేశారు. తదుపరి సి ఈ ఐ ఆర్ ద్వారా



జిల్లా వ్యాప్తంగా పలు సందర్భాలలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితుల కు 28 మొబైల్ ఫోన్ లను తిరిగి అందజేయడం జరిగింది. మొబైల్ ఫోన్లను అందుకున్న వారు పోలీస్ స్టేషన్ ల వారిగా ఇచ్చోడ 8, నేరడిగొండ 7, ఆదిలాబాద్ వన్ టౌన్ 2,మావలా 4, ఆదిలాబాద్ రూరల్ 1, ఇంద్రవెల్లి 3, ఉట్నూర్ 2. జిల్లాలో నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులు తదితర అంశాలపై జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, డిసిఆర్బి, ఫింగర్ ప్రింట్, ఐటీ సెల్, సైబర్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10 ఏళ్లలో వాళ్లు ఏం చేయలేకనే సాగునీటి రంగం వెనుకబడింది

### ఎమ్మెల్యే రామారావు పటేల్ సూచనలను పరిగణలోకి తీసుకుంటాం

### అసెంబ్లీలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

### పదేపదే రామారావు పటేల్ పేరును ప్రస్తావించిన మంత్రి

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 19 :**10 సంవత్సరాల పాలనలో గత పాలకుల నిర్లక్ష్యం మూలంగానే సాగునీటి రంగం ఎంతో వెనుకబడిందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూచనలను పరిగణలోకి తీసుకొని పెండింగ్లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పునరుద్ధరిస్తామని సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వెల్లడించారు. బ్రహ్మేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్లు పరికరాలు దొంగతనానికి గురయ్యాయని ప్రస్తావించగా, మంత్రి గత పాలకుల వైఫల్యాలు ఎండగడుతూ, వీటి విషయంలో ఉద్యోగ నియామకాలు సైతం జరిపామని లిఫ్ట్ ఇరిగేషన్ ను పునరుద్ధరిస్తామ న్నారు. వీటి విషయంలో ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని, ప్రజా ప్రతినిధిగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మరింత దృష్టి సారించి, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను యుద్ధప్రాతిపాదికన పూర్తి చేస్తామన్నారు. పలుమార్లు రామారావు పటేల్ పేరును ప్రస్తావించడంతో మన నియోజకవర్గంలో సాగునీటి రంగానికి నిధులు వస్తాయన్న ఆశ ఏర్పడింది. అదేవిధం గా గడ్డెన్న వాగు ప్రాజెక్టు,



గుండెగాం పునరావాసం అంశా లను సైతం పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఎక్కువసే పు ముధోల్ నియోజక వర్గానికి సంబంధించిన అంశాలపై మంత్రి ఎక్కువ సేపు మాట్లాడడం తో ప్రజల్లో హర్షం వ్యక్తమైంది.

# పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో దారుణం





### పాము కాటుకు మరో విద్యార్థికి ప్రణాపాయ స్థితి

### పాములతో కలకలం విద్యార్థులకు సంకటం

**మెట్ పల్లి ( మన వెలుగు ) డిసెంబర్ 19 :**మెట్ పల్లి మండల పరిధిలోగల పెద్దాపూర్ గ్రామాని కి సంబంధించిన గురుకుల పాఠశాలలో బుధవారం అఖిల్ అనే ఎనిమిదో తరగతి విద్యార్థి పాముకాటుతో అస్వస్థత తో ఉన్నట్లుగా వైద్యులు నిర్ధారించి చెప్పారు. ఈ క్రమంలో మరుసటి రోజు గురువారం యశ్వంత్ అనే మరో 8 వ తరగతి విద్యార్థి పాము కాటుకు గురయ్యాడు. ఇలాంటి సంఘటనలు పలుమార్లు పునరావృత్తం కావడంతో భయభ్రాంతులకు గురైన తల్లిదండ్రులు, బిఆర్ఎస్ నాయకురాలు తుల ఉమ గ్రామ ప్రజలు ఏబీవీపీ నాయకులు, తమ నిరసనను వ్యక్తం చేస్తూ, బిఆర్ఎస్ నాయకురాలు తుల ఉమ ధర్నాలో సంఘీభావం తెరపి బైఠాయించడంతో ధర్నా మరింత ఉధృతం అయింది. జగిత్యాల జిల్లా కలెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని సంఘటనకు సంబంధించినటువంటి వివరాలను విచారణ చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి ప్రాణాపాయం లేకుండా భరోసా ఇవ్వాలని జగిత్యాల మెట్ పెల్లి ప్రధాన రహదారి పై బైటాయించి డిమాండ్ చేశారు. ధర్నాకు బైఠాయించిన వారి వినతి మేరకు కలెక్టర్ కు బదులుగా జాయింట్ కలెక్టర్ బిఎస్ లత సంఘటనా స్థలానికి చేరుకొని వారి డిమాండ్లను పరిగణలోకి తీసుకొని పరిశీలిస్తానని భరోసా ఇవ్వడంతో ధర్నా కార్యక్రమం ముగిసింది

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తా

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**

**జాతీయ రైతు దినోత్సవం సదస్సులో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఏలూరు ( మన వెలుగు ) డిసెంబరు 19 :** రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఫార్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో గురువారం జరిగిన సదస్సుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రైస్ బౌల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా పిలిచే ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని ఎంపీ తెలిపారు. ఏలూరు జిల్లాలో మెట్ట, మాగాణి, వాణిజ్య వంటి అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నారని, రైతుల సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. తాను ఎంపీగా విజయం సాధించిన అనంతరం పామాయిల్, పొగాకు, ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించినట్లు ఎంపీ వెల్లడించారు. ఎన్నికల సమయంలో పామాయిల్ టన్ను రూ.12 వేలు ధర పలకగా రూ.17 వేలు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడటంతో ప్రస్తుతం రైతులకు రూ.20 వేలు పైచిలుకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఎంపీ తెలిపారు. పంట ఉత్పత్తిపై పరిమితి ఉండటం వల్ల తాము ఆర్థికంగా నష్టపోతున్నామని పొగాకు సాగు చేస్తున్న రైతులు ఎంపీగా గెలిచిన మరునాడే తన ఎదుట గోడు వెళ్ళబోసుకున్నారని, సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంట ఉత్పత్తి పరిమితిని ఎత్తి వేయించడం వల్ల పొగాకు రైతులకు రూ.110 కోట్ల మేర లబ్ధి చేకూరిందని ఎంపీ స్పష్టం చేశారు. పొగాకు ఉత్పత్తుల వినియోగం తగ్గించాలని ప్రస్తుతం 28 శాతం ఉన్న జీఎస్టీని 34 శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, తద్వారా రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున జీఎస్టీ పెంచవద్దని ఇప్పటికే తాను కేంద్ర పెద్దలకు విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ తెలిపారు. త్వరలోనే దీనిపై పొగాకు బోర్డు చైర్మన్, కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఆక్వా రైతులకు నాణ్యమైన ఫీడ్ అందించడంతో పాటు రాయితీపై విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. రైతులకు మరింతగా గిట్టుబాటు ధర కల్పించడానికి ఏలూరు జిల్లా పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు, శీతల గిడ్డంగుల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పదవికి రాజీనామా చేయాల్సిందే



**దేశ ప్రజలకు హెూం మంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలి**

**అడ్వకేట్ జగన్ మోహన్ బీఎస్పీ**

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 19 :** ముదోల్ నియోజకవర్గం భైంసా మండలంలోని మహగాం గ్రామంలో బీఎస్పీ నిర్మల్ జిల్లా ఇంచార్జీ జగన్ మోహన్ మాట్లాడుతూ... దేశంలోని సర్వ జనులకు ప్రజలకు అంబేద్కర్ మార్గదర్శని,దేవుడుతో సమానమని ప్రపంచ దేశాలు కూడ కోనయాడుతుంటే, జ్ఞానం పుట్టిన రోజు అని చెప్పి అంబేద్కర్ జయంతిని ఐక్యరాజ్యసమితి లాంటివి జరుపుకుంటుంటే దేశ హెూం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు హాస్యస్పదంగా ఉన్నాయని వెంటనే హెూం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ బిక్షతో హెూమ్ మంత్రి అయినా విషయం అమిత్ షా కు తెలియదా అని ప్రశ్నించారు. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా వైఖరిని ప్రజలు గమనించాలని, ఈ మాటలతో ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్నారని అన్నారు. భారత దేశ రాజ్యాంగా నికి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తే సహించేది లేదని అన్నారు. పార్లమెంటు సాక్షిగా దేశ రాజ్యాంగ రక్షకుడు ప్రపంచ మేధావి అంబేద్కర్ గారిని అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, బీఎస్పీ జిల్లా ఇంచార్జీ అడ్వకేట్ జగన్ మోహన్ డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగానికి బీజేపీ వ్యతిరేకమని మరో సారి నిరూపితమయిందన్నారు.అంబేద్కర్ రాజ్యాంగ భిక్షతోనే కేంద్ర మంత్రి పదవి అనుభవిస్తున్న విషయం అమిత్ షా కు తెలియధా అంటూ ఫైర్ అయ్యారు.దేశ ప్రజలకి అసలైన దేవుడు మానవ హక్కులను కల్పించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు.అలాంటి ప్రపంచ మేధావిని అవమానించడం బీజేపీ కుల,సంకుచిత రాజకీయాలకు నిదర్శనమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకుంటే బీజేపీ ఈ రోజు దేశాన్ని పరిపాలించే దా అని ప్రశ్నించారు.తక్షణమే దేశ ప్రజలకు బీజేపీ హెూం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఈసమావేశంలో నియేజక వర్గం ఇంచార్జీ పవార్ అనిల్,నియేజక వర్గం అధ్యక్షులు సునీల్,జిల్లా మహిళ కన్వీనర్ ఎస్కే.లక్ష్మీ యాదవ్, ముధోల్ మండల అధ్యక్షులు శ్రీదర్, లక్ష్మణ్ చంద్ర శంకర్ చంద్ర భైంసా మండల కన్వీనర్ తదితరులు ఉన్నారు.

# ఆత్మహత్యల నివారణకు ప్రత్యేక చర్యలు





**జిల్లా ఎస్పి డాక్టర్ జానకి షర్మిల**

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 19 :**గోదావరి నదిలో ఆత్మహత్యల నివారణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. బాసర గోదావరి నది బ్రిడ్జ్ ని భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్, ముధోల్ సీ ఐ మల్లేష్, బాసర ఎస్సై గణేష్ లతో కలసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ లో పోలీస్ అధికారులతో కలసి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేను చార్జ్ తీసుకున్న గత సంవత్సరం నుండి బాసర బ్రిడ్జ్ పై ఆత్మహత్య లు నన్ను కదిలించాయి. ప్రభుత్వ సహాయం తో బాసర బ్రిడ్జి పై ఇరు వైపులా సుమారు ఆరు ఫీట్ల జాలిలు, కెమెరాలు ఏర్పాటు చేసి బాసర పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేస్తామని తెలిపారు. 24 గంటలు ఇద్దరు మహిళా కానిస్టేబుల్ లతో పాటు రెండు ద్విచక్ర వాహనాలు బాసర బ్రిడ్జ్ పై బ్లూకోట్ సిబ్బందిని నియమిస్తామని అన్నారు. ఎల్లవేళలా గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంచి ఆత్మహత్య ల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంతామని పేర్కొన్నారు. బాసర బ్రిడ్జి పై సగ భాగం నిజామాబాద్ జిల్లా పరిధి లో ఉండటం తో నిజామాబాద్ సీపి తో మాట్లాడి వారి సమన్వయం తో ఆత్మహత్య ల నివారణకు నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు.

# జగిత్యాల ఆస్పత్రి సూపరింటెండెంట్ పై వేటు




**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 19** :జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు ను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికా రులకు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరవ్వడం, విధుల్లో నిర్లక్ష్యం కారణంగా సరెండర్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జనరల్ బాడీ మీటింగ్ లకు హాజరు కాకపో వడం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన కంప్లైంట్ తో పాటు ఇతర కారణాల దృష్ట్యా సరెండర్ చేస్తున్నట్లుగా వివరించారు.

# చలికాలంలో ఉదయాన్నే నిమ్మరసం తాగితే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే..!

చలికాలంలో మనకు సీజనల్ వ్యాధులు అనేకం వస్తుంటాయి. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ ఈ సీజన్‌లో మనల్ని ఇబ్బందులకు గురిచేస్తుంటాయి. కాస్తంత చల్లని నీళ్లను తాగినా చాలు వెంటనే ముక్కు దిబ్బడ వచ్చేస్తుంది. అలాగే దగ్గు కూడా వస్తుంది. ఈ సీజన్‌లో మన ఇమ్యూనిటీ పవర్ కూడా తగ్గుతుంది. దీనికి తోడు ఎండ తక్కువ ఉంటుంది కనుక మనకు విటమిన్ డి కూడా చాలా తక్కువగా లభిస్తుంది. అయితే ఈ సీజన్‌లో వచ్చే అన్ని సమస్యలకు చెక్ పెడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు నిమ్మరసం తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ నిమ్మరసం కలిపి తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు. చలికాలంలో ఈ విధంగా కచ్చితంగా తాగాలని వారు సూచిస్తున్నారు.మన శరీరంలో లివర్ అనేక కీలక విధులను నిర్వహిస్తుంది. లివర్ సుమారుగా 800 పైగా జీవక్రియలను నిర్వహిస్తుంది. అయితే చలికాలంలో లివర్ పనితీరు మందగిస్తుంది. దీంతో వ్యర్థాలు, కొవ్వు పేరుకుపోతాయి. దీంతో లివర్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక లివర్‌ను ఎప్పటి కప్పుడు క్లీన్ చేసుకోవాలి. ఇందుకు గాను నిమ్మరసం ఎంతగానో పనిచేస్తుంది. నిమ్మరసం తాగడం వల్ల లివర్‌లో పేరుకుపోయిన వ్యర్థాలు కరిగిపోతాయి. విష పదార్థాలు బయటకు వస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. లివర్ వ్యాధులు ఉన్నవారు కూడా రోజూ నిమ్మరసాన్ని సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. లివర్ మళ్లీ ఎప్పటిలా చురుగ్గా పనిచేస్తుంది. ఇక ఈ సీజన్‌లో మన చర్మం బాగా పగులుతుంది. పొడిగా మారి దురద పెడుతుంది. కానీ నిమ్మరసం తాగుతుంటే విటమిన్ సి లభిస్తుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. కాంతివంతంగా మారుతుంది. చర్మానికి తేమ, మృదుత్వం లభిస్తాయి. దీంతో చర్మం పొడిబారకుండా, పగలకుండా ఆరోగ్యంగా ఉంటుంది. కనుక నిమ్మరసాన్ని తాగుతుండాలి.నిమ్మరసంలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. అలాగే విటమిన్ సి అధికంగా ఉంటుంది. కనుక దీన్ని రోజూ తాగుతుంటే మన శరీర ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఈ సీజన్‌లో మన రోగ నిరోధక శక్తి తగ్గుతుంది కనుక నిమ్మరసం తాగితే ఇమ్యూనిటీని పెంచుకోవచ్చు. దీంతో ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఫ్లూ జ్వరం కూడా తగ్గుతుంది. గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తాగుతుంటే ఫలితం ఉంటుంది. చలికాలంలో చాలా మంది మలబద్దకం సమస్యతో బాధపడుతుంటారు. రోజూ సుఖ విరేచనం అవక నానా అవస్థలు పడుతుంటారు. అలాంటి వారు రోజూ ఉదయాన్నే పరగడుపునే నిమ్మరసం సేవిస్తుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. నిమ్మరసం తాగడం వల్ల సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారి మెరుగ్గా పనిచేస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి, గ్యాస్, అసిడిటీ ఉండవు.నిమ్మరసాన్ని సేవించడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చలికాలంలో చాలా మందికి బద్ధకం వస్తుంది. ఉదయాన్నే త్వరగా నిద్ర లేవలేకపోతుంటారు. అలాంటి వారు నిమ్మరసం తాగితే యాక్టివ్‌గా ఉంటారు. బద్ధకం పోతుంది.

## ఆల్ ఇండియా పోలీస్ కోకో ఛాంపియన్షిప్ కు ఎంపికైన కానిస్టేబుల్

**కానిస్టేబుల్ను అభినందించిన జిల్లా ఎస్పీ**



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 19 :**జిల్లా ఆర్మ్డ్ రిజర్వుడు విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తుడి మల్లేశం ఆగస్టు 18 న జరిగిన తెలంగాణ పోలీస్ కోకో సెలక్షన్ విభాగంలో జగిత్యాల జిల్లా పోలీసు శాఖ తరఫున పాల్గొని పంజాబ్ రాష్ట్రంలో జరిగే ఆలిండియా కోకో పోలీస్ క్రీడలకు ఎంపిక కావడం జరిగింది.తెలంగాణ పోలీస్ శాఖ నుండి కోకో విభాగంలో ఆల్ ఇండియా పోలీస్ క్రీడలకు ఎంపికైనందుకు మల్లేశం ను ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, రామకృ ష్ణ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ సర్వే



**ముధోల్ ( మనవేలుగు ) డిసెంబర్ 19 :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇండ్లు లేనిపేద ప్రజల కోసం చేపట్టిన సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. గురువారం మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో అధికారులు ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను నమోదు చేసుకుం టున్నారు. మండలంలోని అష్ట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్ ఇంటింటా తిరుగుతూ లబ్ధిదారుల వద్ద నుండి వివరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ లో నమోదు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ఇంటి వద్దనే ఉండి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండి ఇందిరమ్మ సర్వే వివరాలకు సహకరించాలని కోరారు

## 70లక్షల ఉపాధి నిధులు మంజూరు

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి నారాయణరావు పటేల్**



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్19 :**తానూర్ మండలంలోని పలు గ్రామాలలో 70 లక్షల రూపాయల ఉపాధి నిధులు మంజూరు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి-డిప్యూటీ సీఎం భట్టి విక్రమ- కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్-ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్కకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.తానూర్ మండలానికి ఏ సమస్య ఉన్నా సరే నేనున్నా అంటూ పల్లె పల్లెనా వాడవాడల రోడ్డు నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం తదితర అభివృద్ధి కొరకై పాటుపడుతున్న మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణరావు పటేల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా బోల్సా గ్రామానికి 9 లక్షల సిసి రోడ్డు, ఐదు లక్షల బీసీ కమ్యూనిటీ హాల్ కొరకు ప్రోసిడింగ్ ఇవ్వడం జరిగింది. ప్రజల తరఫున ధన్యవా దాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్, మాజీ కొ ఆప్షన్ సభ్యులు గోవింద్ పటేల్, తానూర్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఎంపి వైద్యుల కార్యవర్గం ఎన్నిక



**ముధోల్ (మనవెలుగు) డిసెంబర్ 19 :**లోకేశ్వరం మండలం ఆర్ఎంపి -పిఎంపీ అసోసియేషన్ కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గంగాధర్ (గుడిసెరా), ప్రధాన కార్యదర్శి విక్రమ్ (గడిచందా), కోశాధికారి ప్రవీణ్ (పుష్పూర్), ఉపాధ్యక్షుడు భూపేష్ (పొట్టిపెల్లి), సహాయ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సలహాదారులు రాజేశ్వర్, రాంప్రసాద్, సుభాష్, ప్రవీణ్, సంజీవ్, రతన్లను ఎన్నుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎంపి వైద్యుల అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పిఎంపి వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ ఎస్ఐ ని సన్మానించిన మాజీ సర్పంచ్లు




**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 19 :** మండల కేంద్రమైన ముధోల్ లోని పోలీస్ స్టేషన్లో ఇటీవలే ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సంజీవ్ కుమార్ ను మాజీ సర్పంచులు వెంకటపూర్ రాజేందర్, అమృత మురళి శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మాజీ ఉప సర్పంచ్ సంజీవ్, నాయకులు పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వాటర్ బాటిల్.. ధర తెలిస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే..స్పెషల్ ఏంటంటే..



**అమెరికా:** ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వాటర్ బాటిల్ సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. ఈ బాటిల్ కొన్న డబ్బుతో ఓ చిన్నపాటి కారు లేదంటే, ఓ ఐఫోన్ కొనుక్కోవచ్చు. అవును, ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వాటర్ బాటిల్..ఇందులో నీరు కూడా అత్యంత స్వచ్ఛమైనదిగా చెబుతున్నారు.సాధారణంగా 1 లీటర్ వాటర్ బాటిల్ రూ. 20. ఉంటుంది. మరీ బ్రాండెడ్ అయితే మరో పది రూపాయలు ఎక్కువగా ఉండొచ్చు. కానీ, మీరు ఎప్పుడైనా 1 లీటర్ నీటి కోసం లక్షల రూపాయలు ఖర్చు చేశారా..? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వాటర్ బాటిల్ సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. ఈ బాటిల్ కొన్న డబ్బుతో ఓ చిన్నపాటి కారు లేదంటే, ఓ ఐఫోన్ కొనుక్కోవచ్చు. అవును, ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వాటర్ బాటిల్ జపాన్ మినరల్ వాటర్ బ్రాండ్ ఫెలికో జ్యువెలరీ. ఈ బాటిల్ డిజైన్‌తో పాటు అందులోని నీరు చాలా స్వచ్ఛంగా ఉంటుందని చెబుతున్నారు. అందుకే ఈ వాటర్ బాటిల్ ధర రూ.1.15 లక్షలు.ఈ నీరు కోబ్ రోకా నేషనల్ పార్క్‌లో ఉంది. ఈ పార్క్ పరిసరాల్లో ఎలాంటి పారిశ్రామిక, వ్యవసాయ ఆధారిత కార్యకలాపాలు లేకుండా పూర్తి స్వచ్ఛమైన వాతావరణం ఉంటుంది. అందుకే దాని స్వచ్ఛత, అధిక ఖనిజ పదార్థాలకు ప్రసిద్ధి చెందింది. ఈ నీటిలో ఆక్సిజన్ కంటెంట్ చాలా ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. కంపెనీ ఈ నీటిని గ్రానైట్ వడపోత ప్రక్రియ ద్వారా ఫిల్టర్ చేస్తుంది. దీనిలో అన్ని రకాల మలినాలు సహజంగా నీటి నుండి తొలగించబడతాయని చెబుతున్నారు. అందుకే 750 ఎంఎల్ వాటర్ బాటిల్ ధర సుమారు రూ.1.15 లక్షలకు విక్రయిస్తున్నారు. అంతేకాదు.. దీని బాటిల్ కూడా ప్రత్యేకం.జపనీస్ ఫిలికో దాని బాటిల్ రూపకల్పనకు కూడా ప్రసిద్ధి చెందింది. కంపెనీ వాటర్ బాటిళ్లను వివిధ రకాల వజ్రాలు, ఆభరణాలతో అలంకరిస్తుంది. బంగారు పొరతో తయారు చేసిన ఈ బాటిల్ మూత వజ్రాలతో పొదిగి ఉంటుంది.

## ఇరు దేశాలకు సవాల్ విసురుతోన్న దోమలు.. పట్టుకోవడానికి ట్రాకింగ్ పరికరాలు ఎందుకంటే..



**అమెరికా:** మలేరియా వ్యాధి నుంచి బయటపడటం దక్షిణ కొరియాకు కష్టంగా మారుతోంది. మీడియా కథనాల ప్రకారం ఈ సమస్య నుంచి బయటపడటానికి ఆ దేశం ఇప్పుడు కొత్త పద్ధతిని అనుసరిస్తోంది. ఉత్తర, దక్షిణ కొరియాలను వేరుచేసే భారీ కాపలా ఉన్న సరిహద్దు దగ్గర కొన్ని రకాల ట్రాకింగ్ పరికరాలు అమర్చబడ్డాయి. అయితే ఇవి మనుషులనో .. లేదా దేశ రక్షణ కోసమో కాదు.. మలేరియా వ్యాధిని కలిగించే దోమలను పట్టుకోవడానికిఉత్తర కొరియా, దక్షిణ కొరియా దేశాల సరిహద్దు వద్ద భారీ కాపలా ఉంటుంది. ఈ సరిహద్దు దగ్గర దక్షిణ కొరియా 76 ట్రాకింగ్ పరికరాలను ఏర్పాటు చేసింది. ఈ పరికరాలు క్షిపణులను లేదా సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించడానికి కాదు. సరిహద్దు దాటి వచ్చే మలేరియా దోమలను పట్టుకోవడానికి ఈ పరికరాలను ఏర్పాటు చేసింది. ఈ విషయం వింతగా అనిపించవచ్చు. అయితే ఇది వాస్తవం. దీని వెనుక తీవ్రమైన కారణం ఉంది. దక్షిణ కొరియాలో దోమల ద్వారా సంక్రమించే తీవ్రమైన మలేరియా వ్యాధి వ్యాపిస్తోంది. ఈ వ్యాధి ఆ దేశ ప్రజలకు ప్రధాన ఆరోగ్య సవాలుగా మారిపోయింది. %యాహూ% ఏజెన్సీ నివేదిక ప్రకారం ఈ సమస్యకు మూలం పొరుగు దేశం, శత్రు దేశమైన ఉత్తర కొరియా. ఆ దేశంలో మలేరియా ఇప్పటికీ ఒక సాధారణ వ్యాధి. ఉత్తర కొరియాలో పూర్తిగా నిర్మూలించబడలేదు. దీంతో పొరుగు దేశం సమస్య దక్షిణ కొరియాకు అతి పెద్ద సమస్యగా మారింది.దక్షిణ కొరియా కూడా ఈ ఏడాది దేశవ్యాప్తంగా మలేరియా వ్యాధి విషయంపై జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేసింది. వాతావరణ మార్పుల కారణంగా ముఖ్యంగా భారీ వర్షాల కారణంగా దోమల ద్వారా వ్యాపించి వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. %ఐబీ% హిందీ నివేదిక ప్రకారం ఈ సమస్యపై ఉత్తర, దక్షిణ కొరియా కలిసి పనిచేయకపోతే పరిస్థితి మరింత దిగజారుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరించినట్లు తెలుస్తోంది.మలేరియా రహిత దేశమని దక్షిణ కొరియా ఒకసారి ప్రకటించింది. అయితే 1993లో డిమిలిటరైజ్డ్ జోన్‌లో విధులను నిర్వహిస్తున్న ఒక సైనికుడికి ఈ మలేరియా వ్యాధి సోకింది. అప్పటి నుంచి ఈ వ్యాధి కొనసాగుతోంది. 2023లో కేసులు దాదాపు 80 శాతం పెరిగి 2022లో 420 నుంచి 747కి చేరుకున్నాయి.రెండు దేశాల మధ్య అసలు సమస్య డిమిలిటరైజ్డ్ జోన్ అంటే %ఐడీజీ%. ఇది నాలుగు కిలోమీటర్ల వెడల్పు గల జనావాసాలు లేని భూభాగం. ఇది 250 కిలోమీటర్ల పొడవైన ఉమ్మడి సరిహద్దు వెంట ఈ భూభాగం ఉంటుంది. ఈ సైనికరహిత జోన్ ప్రాంతం దట్టమైన పచ్చని అడవులతో చుట్టుముట్టబడి ఉంది. ఈ భూమి మానవ నివాసానికి యోగ్యం కావు. ఎందుకంటే ఈ సరిహద్దు ప్రాంతం కొరియా యుద్ధ విరమణ తర్వాత 1953లో ఏర్పాటు చేయబడింది.ల్యాండ్‌మైన్‌లతో నిండిన ఈ సరిహద్దు ప్రాంతం దోమలు వృద్ధి చెందడానికి ఉత్తమమైన వాతావరణాన్ని కల్పిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వీటిలో మలేరియాను వ్యాప్తి చేసే దోమలు కూడా ఉన్నాయి. ఇవి 12 కిలోమీటర్ల దూరం వరకు వ్యాపించి ఉన్నాయి. గత దశాబ్దంలో దక్షిణ కొరియాలోని దాదాపు 90 శాతం మంది మలేరియా రోగులు %ఐడీజీ% సమీపంలోని ప్రాంతాల్లోని వారే అని అధికారిక డేటా ద్వారా తెలుస్తోంది.

# ప్రపంచ వ్యాప్తంగా 2025లో వలస విధానాలు మారనున్నాయా, అమెరికాకు వెళ్లడం కష్టమవుతుందా?





**అమెరికా:** ఏటా ప్రపంచవ్యాప్తంగా వలసలు పెరుగుతున్నాయి. భవిష్యత్తులో వలసలు తగ్గుతాయని చెప్పలేం.గడిచిన దశాబ్దంలో వలసదారులకు ఎన్నో అవరోధాలు ఎదురయ్యాయి. డోనల్డ్ ట్రంప్ మొదటిసారి అమెరికా అధ్యక్షుడు అయినప్పుడు వలసల నిరోధానికి సరిహద్దుల్లో గోడ కడతాననడం, కోవిడ్ మహమ్మారి కారణంగా ప్రయాణాలపై ఆంక్షలతోపాటు యూకే, యురోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛాయుత రాకపోకలకు బ్రెగ్జిట్ ఆటంకంగా మారడం లాంటివి చూశాం.ఇక ప్రపంచంలో వలసలకు అతిపెద్ద గమ్యస్థానాలైన రెండు దేశాలలో 2025వ సంవత్సరం భారీ రాజకీయ మార్పులతో మొదలు కానుంది. అమెరికాలో డోనల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా జనవరిలో బాధ్యతలు చేపట్టనున్నారు. జర్మనీలో ముందస్తు ఎన్నికలు ఫిబ్రవరిలో ఉండొచ్చని భావిస్తున్నారు.జర్మనీలో కఠినమైన వలసవిధానాలు అమలు చేస్తామని చెబుతున్న పార్టీలకు ఫలితాలు అనుకూలంగా వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

డిసెంబర్ 18న అంతర్జాతీయ వలస దినోత్సవం. ఈ సందర్భంగా 2025లో అంతర్జాతీయ వలసలు ఎలా ఉండనున్నాయో చూద్దాం. మూడు దశాబ్దాలుగా అంతర్జాతీయంగా వలసల సంఖ్య స్థిరంగా పెరుగుతోంది. అయితే ప్రపంచ జనాభాతో పోల్చుకుంటే ఒక దేశం నుంచి మరో దేశానికి వలసపోయేవారి శాతం కొంత తక్కువగా ఉంది.“మేం 25 ఏళ్ల వలసల డేటాను, అలాగే మానవాభివృద్ధి సూచిక డేటాను పరిశీలించాం. అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రజలు అంతర్జాతీయంగా మధ్య, అధిక, మానావాభివృద్ధి బాగా జరిగిన దేశాలకు వెళ్లడం కష్టతరంగా మారడాన్ని గమనించాం” అని ఐక్యరాజ్యసమితిలోని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐఓఎం) కు చెందిన మైగ్రేషన్ రీసర్చ్ అండ్ పబ్లికేషన్స్ విభాగం అధిపతి మేరీ మెక్ ఔలిఫ్ చెప్పారు.“సాధారణ మార్గాల్లో వెళ్లడం వలసదారులకు కష్టంగా మారిన ధోరణిని ఇది స్పష్టంగా చూపిస్తోంది. అంతర్జాతీయంగా జరిగే చాలా వలసలలో ఎక్కువ భాగం సంపన్న దేశాల మధ్యనే జరుగుతోంది. వాటిల్లోనే ఒక దేశం నుంచి మరో దేశానికి వలసలు సాగుతున్నాయి” అని ఔలిఫ్ చెప్పారు. ఇందుకు ఆమె యూరప్ దేశాల మధ్య వలసలను ఉదాహరణగా చూపారు.ఫొటో క్యాప్షన్,దశాబ్దాల కాలంలో అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యలో పెరుగుదలను చూపుతున్న చార్ట్ఈయూ, ఎకోవాస్, మెర్కోసూర్ వంటి స్వేచ్ఛాయుత రాకపోకలు ఉన్న ప్రాంతాల్లో వలసలు ఎక్కువగా ఉన్నాయని చెప్పిన ఔలిఫ్, దక్షిణాసియా దేశాల నుంచి గల్ఫ్ దేశాలకు ప్రధాన ఇమ్మిగ్రేషన్ కారిడార్ ఉందని తెలిపారు.ప్రపంచంలో 70 లక్షల మంది అంతర్జాతీయ విద్యార్థులు ఉన్నారు. మూడు దశాబ్దాలలోపే ఈ సంఖ్య మూడు రెట్లు పెరిగింది.సిరియాలో అసద్ ప్రభుత్వ పతనం కారణంగా విదేశాలలో తలదాచుకుంటున్న 60 లక్షల మంది సిరియన్లు తమ దేశానికి తిరిగి వచ్చే అవకాశం ఉంది.సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ రష్యాకు పారిపోయిన తొలినాళ్లలో తుర్కియే సరిహద్దు వద్ద సిరియాకు తిరిగివెళ్లేందుకు సిరియన్లు క్యూ కట్టారు. అయితే ఇదే పరిస్థితి కొనసాగితే సిరియాలో భద్రతపరమైన స్థితిగతులు ఎలా మారుతాయనేది ఊహించలేం. అనిశ్చితి చుట్టుముట్టిన పరిస్థితులలో సిరియా పాలన ఎలా ఉండనుందో చెప్పలేం.డోనల్డ్ ట్రంప్‌కు, ఆయన వర్గానికి వలసలు చాలా కీలకమైన విషయం. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన వలసల గమ్యస్థానం అమెరికానే. 2016 అధ్యక్ష ఎన్నికల్లో డోనల్డ్ ట్రంప్ ఈ అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు.అప్పట్లో తన ర్యాలీలో వలసలను అరికట్టేందుకు “గోడ కడతాం” అని ఆయన పదేపదే చెప్పేవారు. దేశంలోకి అక్రమ వలసలను నిరోధించేందుకు మెక్సికన్ సరిహద్దు వెంబడి అడ్డుగోడ నిర్మిస్తామనే హామీని ఉటంకిస్తూ ఆయన ఈ మాట చెప్పేవారు.అయితే తన మొదటి పదవీకాలంలో మెక్సికన్ సరిహద్దు వెంబడి తను అనుకున్న స్థాయిలో కంచెలు, గోడల నిర్మాణాల పొడవు పెంచలేకపోయినా, ఆయన తీసుకున్న ఇతర చర్యలు వలసలపై నిర్మాణాత్మకమైన ప్రభావాన్ని చూపాయి. ట్రంప్ 2017 జనవరిలో అధ్యక్షుడైన తరువాత ఆయన చేసిన మొదటిపని ముస్లిం జనాభా అధికంగా ఉన్న ఏడు దేశాలు(ఇరాన్, ఇరాక్, లిబియా, సోమాలియా, సూడాన్, సిరియా, యెమెన్) ప్రజలు అమెరికాకు రాకుండా ప్రయాణ నిషేధాన్ని విధించడం. అందుకే ఈ విధానాన్ని “ముస్లిం నిషేధం”గా పిలుస్తారు.ఈ నిషేధంపై ట్రంప్ సంతకం చేసే సమయంలో ఆయా దేశాల నుంచి అమెరికాకు ప్రయాణమై విమానాల్లో ఉన్నవారు సుమారు 2 వేల మంది దాకా ఉంటారు. వారు అమెరికాలో దిగాక అందరినీ అదుపులోకి తీసుకున్నారు.దీంతోపాటు ఏడాదికోసారి లాటరీ పద్ధతిలోఇచ్చే డైవర్సిటీ ఇమ్మిగ్రెంట్ వీసా కార్యక్రమాన్ని కూడా ట్రంప్ రద్దు చేశారు. ఈ పద్ధతిలో అమెరికాలో నివసించేందుకు, పనిచేసేందుకు హక్కులు కల్పించేవారు.కోవిడ్ మహమ్మారి సమయంలో తమ దేశ కార్మికుల మార్కెట్‌ను రక్షించుకోవడమే లక్ష్యంగా ట్రంప్ తన పాలనాకాలం చివరి సంవత్సరంలో ఈ ప్రక్రియను నిలిపివేశారు. ఫలితంగా లాటరీ విజేతలై కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి సిద్ధమవుతున్న వేలాది మందికి ఇది ఆటంకంగా మారింది.“నేను 2019లో లాటరీలోకి ప్రవేశించా. 2020 జూన్‌లో ఫలితాలు వచ్చాయి. నాకు లాటరీ తగిలినట్టు చూశాను” అని తుర్కియేకు చెందిన 27 ఏళ్ల మహిళ ఇర్మాక్ (ఆమె అసలు పేరు కాదు) చెప్పారు.“ద్విలింగ సంపర్కురాలిగా, నాస్తిక మహిళగా, నేను నేనుగా జీవించడానికి, భావవ్యక్తీకరణకు తుర్కియే సురక్షితమైన ప్రాంతం కాదనిపించింది. అమెరికాలో వ్యక్తిగత జీవితానికి ఇచ్చే గౌరవం అంటే నాకు ఎంతో ఇష్టం. అమెరికాలో జీవితం సులభంగా గడిచిపోతుందని భావించా” అని ఆమె చెప్పారు.అయితే దీనిపై ఇర్మాక్ తనలాంటివారితో కలిసి చట్టపరమైన అభ్యంతరాలను లేవనెత్తుతూ కోర్టుకు ఎక్కారు. కానీ కేసు ఓడిపోయారు.ఇక ట్రంప్ ప్రజారోగ్యం అంటూ తీసుకువచ్చిన వివాదాస్పద చట్టం సరిహద్దుల వద్ద వలసదారులను, ఆశ్రయం కోరేవారిని వేగంగా తిప్పి పంపడానికి కావాల్సిన అధికారాలను అమెరికా అధికారులకు దఖలు పరిచింది.ట్రంప్ శ్వేత సౌధాన్ని వీడే 2021 జనవరి నాటికి 4లక్షలమంది నిర్బంధానికి, బహిష్కరణకు గురయ్యారు.మాంటెనెగ్రో: ఈ చిన్నదేశానికి రష్యన్లు, యుక్రెనియన్లు భారీగా ఎందుకు వెళుతున్నారు“ఇది ఖర్చుకు సంబంధించిన విషయం కాదు. నిజంగా మాకు వేరే దారిలేదు” అని ట్రంప్ చెప్పారు.తన హామీ అమలు కోసం అమెరికా సైన్యాన్ని వినియోగించుకునేందుకు వీలుగా జాతీయ అత్యవసర స్థితిని ప్రకటిస్తానని చెప్పారు.పది లక్షల మందితో ఈ బహిష్కరణలను ప్రారంభిస్తామని జేడీ వాన్స్ చెప్పారు. ఆయన అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టబోతున్నారు. అయితే ఇది సాధ్యమయ్యే పనేనా అని నిపుణులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

గత దశాబ్ద కాలంగా ఏటా అమెరికాలో అరెస్ట్ అయ్యి బహిష్కరణకు గురవుతున్న వలసదారుల సంఖ్య లక్ష లోపే ఉంటోంది.“ఈ సంఖ్యను ఏడాదిలో పదిలక్షలకు పెంచడానికి అపారమైన వనరులను సమకూర్చాల్సి ఉంటుంది. కానీ అన్ని వనరులు అందుబాటులో ఉండకపోవచ్చు” అని అమెరికన్ ఇమ్మిగ్రేషన్ కౌన్సిల్ పాలసీ డైరెక్టర్ ఆరోన్ రైచ్లిన్ మెల్నిక్ బీబీసీతో అన్నారు.పది లక్షలమంది, అంతకంటే ఎక్కువ బహిష్కరణల కోసం వందలాది బిలియన్లు ఖర్చు అవుతుందని నిపుణులు చెబుతున్నారు.

మరోపక్క ఇంతపెద్ద సంఖ్యలో బహిష్కరణ ప్రక్రియను ఇమ్మిగ్రేషన్ కోర్టు వ్యవస్థలు నిర్వహించలేకపోతున్నాయి. పైగా ఏదైనా సామూహిక బహిష్కరణ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం కూడా ఉంది.తన మొదటి పాలనా కాలంలో డైవర్సిటీ వీసాల లాటరీ విజేతలకు చేసినట్టుగానే చట్టబద్ధమైన వలసలను తగ్గించడంలో ఈసారి ట్రంప్ విజయం సాధించవచ్చేమో.ప్రపంచంలో వలసలకు రెండో అతిపెద్ద గమ్యస్థానమైన జర్మనీలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవల కాలంలో కార్మిక నియామకాల కోసం వలస విధానాలను జర్మనీ సరళతరం చేసింది.ఈ విధానాలకు వ్యతిరేకంగా ఉన్న రైట్ పార్టీలకు అధికారంలోకి వస్తే పరిస్థితి ఏమిటి?కార్మికుల కొరతను ఎదుర్కొనేందుకు జర్మనీ ప్రభుత్వం వలస నిబంధనలను సులభతరం చేసింది. కానీ ప్రస్తుత ప్రధాని ఉలాఫ్ షుల్జ్‌కు చెందిన సోషల్ డెమొక్రటిక్ పార్టీ క్రిస్టియన్ డెమొక్రాట్స్ (డీసీయూ/సీఎస్‌యూ), ఫార్ రైట్ పార్టీ అయిన ఏఎఫ్‌డీ కంటే వెనుకబడి ఉంది.వలసలను కఠినతరం చేయడం జర్మనీ పార్టీల ఎన్నికల ప్రచారంలో భాగం, ముఖ్యంగా సీడీయూ, డీసీయూ పార్టీలు, అతిమితవాద ఏఎఫ్‌డీ, ఫార్-లెఫ్ట్ బీఎస్‌డబ్ల్యు పార్టీల ప్రచారంలో ఇది కీలకం” అని జర్మన్ కౌన్సిల్ ఆఫ్ ఫారిన్ రిలేషన్స్ సెంటర్ ఫర్ మైగ్రేషన్ హెడ్ విక్టోరియ రైటెగ్ చెప్పారు .కార్మికుల కొరత కారణంగా జర్మన్ పార్టీలు సాధారణ వలసలను తక్కువగా విమర్శించినప్పటికీ, 10 మందిలో ఆరుగురు ఈ మూడు పార్టీలకు మద్దతు ఇస్తున్నారు. “ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని చూస్తే ఫిబ్రవరి తరువాత అధికారంలోకి వచ్చే పార్టీ కచ్చితంగా జర్మనీ వలస విధానాలను కఠినతరం చేస్తుంది. క్రిస్టియన్ డెమొక్రాట్స్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం దీనిని మరింత కఠినతరం చేయవచ్చు అని రైటెగ్ నమ్ముతున్నారు.జర్మనీ, అమెరికా దేశాలు వలస విధానాలను కఠినతరం చేస్తే, మిగిలిన దేశాలు కూడా మరిన్ని నిబంధనలను అమలు చేయవచ్చు. అయితే ప్రాంతీయ విధానాల కారణంగా ఈయు, ఎకోవాస్, దక్షిణాసియా, గల్ఫ్ మార్గాలు పెద్దగా ప్రభావితం కాకపోవచ్చు.“దక్షిణాసియా నుంచి గల్ఫ్ దేశాలకు భారీగా కార్మికుల వలసలు ఉంటాయి. కార్మికులకు డిమాండ్ ఉన్న కారణంగా అవి కొనసాగుతాయి. గల్ఫ్‌లోని చాలా దేశాలకు కార్మికులవలస అనేది కీలకమైన అంశంగా ఉంది. వీరంతా ముఖ్యమైన సేవలు అందిస్తుంటారు” అని మేరీ మెక్ ఔలిఫ్ చెప్పారు.వలసల విధానంలో విశ్వాసాన్ని తగ్గించేలా ఆన్‌లైన్‌లో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు.“నావరకైతే అంతర్జాతీయ వలసల విషయంలో అతి పెద్ద సమస్య... తప్పుడు సమాచారం వలసలపై విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది” అని చెప్పారు.“యుద్ధాలు, విపత్తుల వల్ల నిరాశ్రయులైనవారు కాకుండా, అంతర్జాతీయ వలస ధోరణులు సాపేక్షంగా ఊహించదగినవి. స్థిరమైనవి. కాలక్రమేణా విధాన మార్పుల ద్వారా మాత్రమే అవి ప్రభావితమవుతాయని” మెక్ ఆలిఫ్ చెప్పారు.“అంతర్జాతీయ వలసలు దీనికి మినహాయింపు అని మాకు తెలుసు. చాలా మంది ప్రజలు తాము జన్మించిన దేశాలలోనే ఉంటారు. అక్కడే నివసిస్తున్నారు” ఔలిఫ్ తెలిపారు.

# మొబైల్ ఫోన్ కొట్టేసి, దాన్నుంచి లోన్ అప్లై చేసి మరీ డబ్బు కాజేసిన దొంగమొబైల్ ఫోన్

నయల్ మెక్ నామీ లండన్‌లోని లోకల్ ట్రైన్‌లో ప్రయాణిస్తున్నప్పుడు, సరిగ్గా ట్రైన్ తలుపులు మూసుకునే సమయానికి ఒక దొంగ ఫ్లాట్‌ఫామ్ వైపు నుంచి వచ్చి నయల్ ఫోన్‌ను చప్పున లాక్కొనిపోయాడు.

రెండు రోజుల తరువాత తన బ్యాంకు ఖాతాలు ఖాళీ అయిపోయినట్లు ఆయనకు తెలిసింది. అక్షరాలా 21 వేల పౌండ్ల ( సుమారు రూ. 22లక్షలు) వరకు పోగొట్టుకున్నారు.అందులో ఆయన పేరు మీద ఆ దొంగ లోన్‌గా తీసుకున్న 7 వేల పౌండ్లు ( సుమారు రూ. 7.5 లక్షలు) కూడా ఉన్నాయి.“గతంలో అమ్మేసుకోడానికి ఫోన్లను దొంగలించేవారు. కానీ ఇప్పుడు మీ సమాచారాన్ని, డబ్బుని దొంగిలించడానికి కూడా ఫోన్లను చోరీ చేస్తున్నారు” అని నయల్ అన్నారు.బ్రిటన్‌లో ఈ తరహా నేరాల కారణంగా నష్టపోయింది నయల్ ఒక్కరే కాదు. ఇంకా చెప్పాలంటే భారతదేశంలో కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నట్లు కథనాలు వస్తూనే ఉన్నాయి.బ్రిటిష్ ట్రాన్స్‌పోర్ట్ పోలీస్ (బీటీపీ) అందించిన సమాచారం ప్రకారం బ్రిటన్ వ్యాప్తంగా రైళ్లు, రైల్వే స్టేషన్లలో దొంగతనాలు 2018 నుంచి 2023 మధ్యలో 53 శాతం పెరిగిపోయాయి.ఇంగ్లండ్, వేల్స్, స్కాట్లాండ్‌లలోని రైళ్లు, అండర్ గ్రౌండ్ వ్యవస్థలను పర్యవేక్షించే అధికారిక విభాగమైన బీటీపీ ప్రకారం, గత కొన్ని సంవత్సరాలుగా డిసెంబర్ నెలలో అత్యధిక చోరీ కేసులు నమోదవుతున్నాయి.సెప్టెంబర్ నుంచి మార్చి మధ్య కాలంలో త్వరగా చీకట్లు కమ్ముకుంటాయి కాబట్టి ఈ కాలంలో దొంగలు రెచ్చిపోతుంటారని బీటీపీకి చెందిన సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జాన్ లవ్‌లెస్ అన్నారు.ఈ దొంగలు పాల్పడే మూడు రకాల దొంగతనాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని బీటీపీ హెచ్చరిస్తోంది.ష్లకర్: ట్రైన్ సీట్‌లో పడుకున్న వారి ఫోనును, వారి నిద్రకు భంగం కలగకుండా చాకచక్యంగా కాజేసేవారు.గ్రాబర్ - ఎవరైనా ఫోనును ఎక్కడైనాపెట్టి, సీరియస్‌గా తమపనిలో నిమగ్నమైనప్పుడు వారిని ఏమార్చి ఫోన్‌ను దొంగిలించేవారు.స్నాచర్ - ట్రైన్ కదిలే వరకు డోర్ దగ్గరే తచ్చాడుతూ, ఎవరైనా దగ్గర్లో మొబైల్ ఫోన్ వాడుతున్నప్పుడు సరిగ్గా డోర్ మూసుకునే టైమ్‌కు దాన్ని లాగేసుకుని అక్కడి నుంచి పరిగెత్తేవాళ్లు. ఇలాంటి సందర్భాలలో బాధితుడు స్పందించేలోపు తలుపులు మూసుకుంటాయి. లండన్‌లో 12 సంవత్సరాలుగా ఉంటున్నారు నయల్. తన మొబైల్ ఫోన్ దొంగతనం కాగానే ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, వెంటనే తన బ్యాంకుకు సమాచారం ఇవ్వాలనిగానీ, క్రెడిట్, డెబిట్ కార్డులను బ్లాక్ చేయాలనిగానీ ఆయనకు ఆలోచన రాలేదు.“అంతా దోచేశారు. నేను ఆన్‌లైన్‌లో బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేసి చూసేసరికి జీరో అని కనిపించింది.” అన్నారు నయల్.అంతే కాదు, ఆ దొంగ తన పేరు మీద ఒక బ్యాంకు నుంచి 7 వేల పౌండ్లకు లోన్ అప్లై చేసి, వచ్చిన డబ్బును ( సుమారు రూ. 7.5 లక్షలు) కూడా కాజేశాడని నయల్ చెప్పారు.“ఆ విషయం తెలియగానే నా ఒళ్లంతా చెమటలు పట్టాయి” అని నయల్ గుర్తు చేసుకున్నారు.“ఫోన్ పోగొట్టుకున్న తర్వాత రెండు రోజుల వరకు నాకు నిద్ర పట్టలేదు. ఫోన్‌ను ఎలా తిరిగి సంపాదించాలా అన్న ఆలోచనతో రోజంతా నా కిచెన్‌లోనే అటూ ఇటూ తిరుగుతూ, అందరితో మాట్లాడుతూ గడిపా.” అన్నారాయన.“నాకు రెండు బ్యాంకు ఖాతాలున్నాయి. వాళ్లు రెండింటినీ ఎలా హ్యాక్ చేసారో నాకు అర్థం కావడం లేదు.” అన్నారు నయల్.“నేను రెండేళ్ల నుంచి లోన్ కోసం అప్లై చేస్తున్నా. కానీ



తిరస్కరిస్తున్నారు. కానీ, నా ఫోన్ దొంగతనం చేసిన వాళ్లు మాత్రం నా నెంబర్ సాయంతోనే లోన్ తీసుకున్నారు. ఇది తలుచుకుంటే నాకు నవ్వొస్తుంది.” అన్నారు నయల్.భారత సంతతి ఎంపీ కూడా బాధితురాలే..స్ట్రాట్‌ఫోర్డ్ అండ్ బో నియోజకవర్గానికి చెందిన భారత సంతతి ఎంపీ ఉమా కుమరన్ కూడా ఈ విషయంపై బీబీసీతో మాట్లాడారు. తన నియోజక వర్గంలో ఫోన్ దొంగతనాలు, దోపిడీల సమస్య ఎక్కువగా ఉందని చెప్పారు. .“అంతెందుకు, నా ఫోన్ కూడా దొంగిలించారు. అదంతా సెకండ్లలో జరిగిపోయింది. నా చేతిలో ఉన్న ఫోన్‌ను అప్పుడే జేబులో పెట్టుకున్నాను. ఆ తర్వాత 30 సెకండ్లలో ఎవరో దాన్ని కొట్టేశారు” అన్నారామె.

“ఈ రోజుల్లో మీ లైఫంతా మీ ఫోన్‌లోనే ఉంటుంది. ఫోన్ పోవడం చాలా చిన్న విషయం అనుకోవచ్చు. కానీ, అది పోగొట్టుకున్న వ్యక్తికి తన జీవితంలో ఏదో కోల్పోయిన ఫీలింగ్ కలుగుతుంది.” అన్నారామె. ఫోన్ స్నాచర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎలా పట్టుకుంటారో చిత్రించేందుకు బీబీసీ ప్రయత్నించింది. చాలామందిని అరెస్టు చేయడాన్ని కూడా గమనించింది.అయితే, అందులో ఒక దొంగ చాలా ఖరీదైన ఫోన్‌ను దొంగిలించాడు. దానికి సిగ్నల్ అందకుండా నిరోధించేందుకు దాన్ని ఒక టిన్ (ఒక రకమైన లోహం)తో చేసిన కవర్‌లో దాచి పెట్టాడు. ఇలా చేయడం ద్వారా పోలీసులు తనను ట్రేస్ చేసే అవకాశం ఉండదన్నది ఆ దొంగ ఆలోచన.మొత్తం మీద నయల్ కేసును పోలీసులు ఛేదించలేకపోయారు. సీసీకెమెరాలో ఎలాంటి ఆధారాలు దొరకనందున ఈ కేసును క్లోజ్ చేస్తున్నట్లు చెప్పారు.అయితే, ఫిర్యాదు ఆధారంగా దొంగిలించిన దానిలో మూడింట రెండు వంతుల డబ్బును బ్యాంకు రీయింబర్స్‌మెంట్ చేసిందని నయల్ బీబీసీతో చెప్పారు.